

# రైజర్స్ వైల్డ్‌ఫైర్

రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం

ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ

లీగ్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు

సన్‌రైజర్స్ హైదరాబాద్ 286/6

ఉప్పల్‌లో పరుగుల వరద

› 12


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

సోమవారం MONDAY 24.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 288 ‖ వెల (Price) రూ.6.50 | దశమి


సోమవారం, సూర్యోదయం: 6-17, సూర్యాస్తమయం: 6-28. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి తెల్లవారుజామున 5-05 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ తెల్లవారుజామున 4-27 వరకు. వర్జ్యం: పగలు 12-20 నుంచి పగలు 1-57 వరకు. రాహుకాలం: ఉదయం 7-49 నుంచి ఉదయం 9-20 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-46 నుంచి పగలు 1-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: రాత్రి 10-00 నుంచి రాత్రి 11-36 వరకు.



• ఉప్పొంగిన అభిమానం





కరీంనగర్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్‌తో గొంతు కలుపుతూ పిడికిలెత్తి నినదిస్తున్న పార్టీ కార్యకర్తలు

## ఒక్క ఓటు..

# శిక్ష ఐదేండ్లు

అరచేతిలో వైకుంఠం చూసి తెలంగాణ ఆగం

మోసపోయి ఓటేస్తే గోస పుచ్చుకునుడే కాంగ్రెస్ నైజం

ఇందిరమ్మ పేరిట ఎమర్జెన్సీ రాజ్యం పోలీసు రాజ్యం, అణచివేత రాజ్యం

అసలు పని వదిలేసి బీఆర్‌ఎస్ వెంటపడుడే పోలీసులు పనిగా పెట్టుకున్నరు

మళ్లీ వస్తం.. హిసాబ్ కిసాబ్ తేలుస్తం: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

*ఇందిరమ్మ రాజ్యమంటే ఏమిటి? ఎమర్జెన్సీ రాజ్యం! పోలీసుల రాజ్యం! అణచివేతల రాజ్యం! సోషల్ మీడియాలో ఒక్క పోస్టు పెడితే పోలీసోళ్లు ఫోన్ చేస్తరు. వాళ్ల అసలు పనులను ఇడిశిపెట్టిండ్రు. బీఆర్‌ఎస్ వెంటపడుడే పనిగా పెట్టుకున్నరు. నేను మీకు మాట ఇస్తున్నా. మళ్లా మన టైం వస్తది. ఒక్కొక్కరి పేరు రాసి పెట్టుర్రి. ఎవర్నీ వదిలే ప్రసక్తే లేదు. రిటైర్ అయినా.. వేరే దేశానికి పోయినా రప్పించి తప్పకుండా అందరి లెక్కలు సెటిల్ చేస్తం. హిసాబ్ కిసాబ్ అన్నీ తేలుస్తం.*

*- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

- రైతన్నల డబ్బులు రాహుల్, ప్రియాంక ఖాతాల్లోనే టకీటకీమని పడుతున్నయ్
- దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ డీలిమిటేషన్ కత్తి
- తెలంగాణ ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ గెలుపు చారిత్రక అవసరం
- ఏప్రిల్ 27 తర్వాత పార్టీ సంస్థాగత నిర్మాణం
- వరంగల్ సభకు లక్షలాదిగా తరలిరావాలి
- గులాబీ శ్రేణులకు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు
- కరీంనగర్‌లో రజతోత్సవ సభ సన్నాహక భేటీ
- కేటీఆర్‌కు నీరాజనం పట్టిన కరీంనగర్ గడ్డ
- ఉత్సాహంగా సాగిన యువత స్వాగత ర్యాలీ

కరీంనగర్, మార్చి 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): 'ఒక్క ఓటుకు శిక్ష ఐదేండ్లు.. ఒక్క తప్పు చేస్తే ఐదేండ్లు బాధపడే పరిస్థితి.. తప్పుడు పాలకులు, వ్యక్తులను ఎన్నుకుంటే, అరచేతిలో వైకుంఠం చూసి మోసపోతే, చార్‌సౌ బీస్ హామీలు నమ్మి ఆగమైతే ఈ పరిస్థితి వస్తది' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ రాజ్యం, పోలీస్ రాజ్యం, అణచివేత రాజ్యం నడుస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. డీలిమిటేషన్ పేరుతో బీజేపీ దక్షిణాది రాష్ట్రాల మెడపై కత్తిపెట్టిందని విమర్శించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివారం మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ › 2వ పేజీలో



• **కరెంటోళ్లపై కన్నెర్ర**

గృహ అవసరాల కోసం సింగిల్ ఫేజ్ కరెంటు ఇవ్వడం లేదని నిర్మల్ జిల్లా కుభీర్ మండలం సోనారి వాసులు స్థానిక సబ్ స్టేషన్ ఎదుట ఆదివారం ఆందోళనకు దిగారు. తమ గ్రామానికి కరెంటు ఇవ్వడంలో విద్యుత్తు శాఖ అధికారులు అలసత్వం వహిస్తునారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. గ్రామస్తులతో పోలీసులు ఫోన్‌లో మాట్లాడి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

# ఐటీకి కరెంట్ కష్టాలు

- సైబర్ సిటీలో అప్రకటిత విద్యుత్తు కోతలు
- ప్రతిరోజూ నాలుగైదుసార్లు ఇదే తంతు
- ఉద్యోగులు కాల్‌లో ఉండగానే కరెంట్ కట్
- సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు తీవ్ర ఇబ్బందులు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 23 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో అప్రకటిత విద్యుత్తు కోతలు ప్రజలకు నానా ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు సర్కిళ్లలో కరెంటు ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో తెలియక జనం ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా ఐటీ కారిడార్‌గా చెప్పే సైబర్ సిటీలో పరిస్థితి దారుణంగా ఉన్నది. విద్యుత్తు కోతలను అధికారికంగా ప్రకటిస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే వీలుంటుంది. కానీ, మెయింటెనెన్స్ పేరుతో ఫిబ్రవరిలోనే చాలాసార్లు కరెంటు కట్ చేశారని మళ్లీ మార్చిలో కూడా ఎలాంటి ప్రకటనలు లేకుండా కరెంటు కట్ చేస్తున్నారని ఐటీ ఉద్యోగులు చెప్తున్నారు. గచ్చిబౌలి, ఇబ్రహీంబాగ్ ప్రాంతాల్లో రోజుకు నాలుగైదుసార్లు కరెంటు తీసేస్తున్నారని, దీంతో ఇండ్ల నుంచి › 6వ పేజీలో




## 'గ్రోక్' ఘాటు.. బీజేపీకి తలపోటు

- దేశంలో వేడివేడిగా ఏఐ రాజకీయ ప్రకంపనలు
- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న చాట్‌బాట్
- ప్రధాని మోదీపై ఎక్స్‌లో ఘాటు వ్యాఖ్యలు
- బీజేపీకి సంబంధించిన ప్రశ్నలపైనా ఇదే తీరు
- ప్రతిపక్షాలకు అస్త్రంగా మారిన సమాధానాలు
- బీజేపీ 'డిజిటల్' దూకుడుకు చాట్‌బాట్ బ్రేకులు

*దేశ రాజకీయాల్లో 'గ్రోక్' ప్రకంపనలు కొనసాగుతున్నాయి. 'ఎక్స్'కు చెందిన ఈ చాట్‌బాట్.. అధికార పార్టీని ఇబ్బంది పెడుతూ.. విపక్ష పార్టీలకు రాజకీయ అస్త్రంగా మారుతున్నది. 11 ఏండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి చక్రం తిప్పుతున్న ప్రధాని మోదీకి, ఇతర అధికారపక్ష కీలక నాయకులకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నది.* › 7

## రాహుల్‌గాంధీ మాటలకు విలువేది?





- హెచ్‌సీయూలో సమస్యలొస్తే ఆదుకుంటామని రాహుల్ హామీ
- 400 ఎకరాల హెచ్‌సీయూ భూముల వేలానికి రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం
- రాహుల్‌గాంధీ స్పందించి భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థుల వినతి
- 'సేవ్ హెచ్‌సీయూ ల్యాండ్స్' పేరుతో రాహుల్‌కు జేఏసీ బహిరంగ లేఖ

హైదరాబాద్ సిటీ బ్యూరో, మార్చి 23 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎలాంటి సమస్యలొచ్చినా ఆదుకుంటామని రాహుల్‌గాంధీ ఇచ్చిన వాగ్దానానికి వ్యతిరేకంగా రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహరిస్తున్నదని హెచ్‌సీయూ జేఏసీ ఆరోపించింది. హెచ్‌సీయూ పరిధిలోని 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించాలని కోరుతూ ఆదివారం రాహుల్‌గాంధీకి 'సేవ్ హెచ్‌సీయూ ల్యాండ్స్' పేరుతో జేఏసీ బహిరంగ లేఖ రాసింది. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్న సమయంలో హెచ్‌సీయూను › 12వ పేజీలో

**రేవంత్ సర్కార్‌పై తరుణ్‌భాస్కర్ అసహనం** › 12

హెచ్‌సీయూ భూములపై ఇన్‌స్టాలో పోస్ట్






› 5

## మరో రైతు ఆత్మహత్య

సాగు కలిసి రాక..

అప్పుల భారంతో మనస్తాపం

సిద్దిపేట జిల్లాలో విషాదం



# కాళేశ్వరం గేట్లెత్తి ఇసుక మేత!

## ఒక్క మేడిగడ్డ వద్దే రూ.1000 కోట్ల విలువైన ఇసుక

- అన్నారం, సుందిళ్లలోనూ అదేస్థాయిలో నిల్వలు
- ఎక్కడికక్కడ సొమ్ము చేసుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు
- బరాజ్‌లను రిపేర్ చేయకుండా పాలకుల నాటకాలు
- ఎన్‌డీఎస్‌ఏ చెప్తేనే పునరుద్ధరిస్తామంటూ డ్రామాలు
- తక్షణ చర్యలకు సిఫారసు చేసినా సర్కారు బుట్టదాఖలు

**2.95 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక రీచ్‌కు ప్రయత్నాలు**

- 2023లోనే హైడ్రోగ్రఫీ సర్వే.. ఇంజినీర్ల అభ్యంతరం

ఓ వైపు కాల్వల్లో నీళ్లు రాక పంటలు ఎండిపోయి రైతులంతా కన్నీళ్లు పెడుతున్నరు. ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోయకుంటే సాగునీరివ్వలేమని అధికారులు తేల్చిచెప్పినా కాంగ్రెస్ సర్కారు కనికరించలేదు. రాష్ట్రమంతటా కృత్రిమ కరువు పరిస్థితులు నెలకొని అన్నదాతలు అల్లాడుతున్నా ప్రభుత్వం ముఖం చాటేయడం వెనుక 'అసలు కథ' వేరే ఉన్నది. మేడిగడ్డ సహా బరాజ్‌లను ఎండబెట్టి ఇసుక నిల్వలను కొల్లగొట్టే పనిలో సర్కారు నిమగ్నమైంది. › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 62 | 101 | 178 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 123 | 203 |

Conditions Apply

Issued in the interest of consumers


## బీసీ రిజర్వేషన్ అమలయ్యేనా?

- కాంగ్రెస్ ఇష్టారాజ్యం.. నిబంధనలకు పాతర
- సర్వే మొదలు కమిషన్ల వరకు అనేక తప్పులు
- గణాంకాలపై స్పష్టత కరువు.. నివేదికలన్నీ గోప్యం
- అనేక లోపాలతో హడావుడిగా అసెంబ్లీలో బిల్లు
- బీసీ కమిషన్ నివేదిక లేకుండానే తెరపైకి చట్టం
- సర్కారు తీరుతో తప్పని న్యాయపరమైన చిక్కులు!
- బీసీ మేధావుల్లో, కులసంఘాల నేతల్లో తీవ్ర చర్చ



హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి చూస్తుంటే, కాశెగడ్డి కావడి గుర్తుకొస్తున్నది. కావడి ద్వారా బరువు మోస్తున్న తండ్రిని చిన్న పిల్లలు, కాశెగడ్డితో తయారుచేసిన కావడితో నీళ్లు మోస్తున్నట్టుగా నటిస్తారు. ఆ కావడితో, పిల్లలు చేసే పనితో ఎలాంటి ప్రయోజనం ఉండబోదు. తండ్రి భారం ఏమాత్రం దిగిపోదు. కాంగ్రెస్ సర్కారు తీరు కూడా అలాగే ఉన్నదని బీసీ మేధావులు ఎద్దేవా చేస్తున్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి › 6వ పేజీలో

## డంపింగ్ యార్డుతో ఆగిన రైతుగుండె

**భూముల రేట్లు పడిపోవడంతో మనోవేదన**




గుమ్మడిదల, మార్చి 23: సంగారెడ్డి జిల్లా ప్యారానగర్‌లో జీహెచ్‌ఎంసీ డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తుండటంతో భూముల రేట్లు పడిపోయాయని, తన ఇద్దరు ఆడబిడ్డల పెండ్లి ఎలా చేయాలని మనోవేదనకు గురై ఓ రైతు గుండె ఆగింది. వివరాల్లోకి వెళ్తే .. › 8వ పేజీలో

*ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ*

**గుండెపోటుతో తహసీల్దార్ మృతి**

విజయ్‌కుమార్‌కు వరుస బదిలీలు › 8

అనారోగ్యం ఉన్నా ఆగని వేధింపులు



## బాలికపై అఘాయిత్యం

- మాయమాటలతో యువకుడి లైంగికదాడి
- గర్భం దాల్చిన బాలిక.. ఫిర్యాదుకు పోలీసుల నిరాకరణ
- వాటర్ ట్యాంకు ఎక్కి బాధితురాలు ఆత్మహత్యాయత్నం
- కుటుంబసభ్యుల ఆందోళనతో కేసు నమోదు

› 8